

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

సోమవారం | 03 | ఆగస్టు | 2026 | పేజీలు: 08


## రహదారులకు మహర్దశ

### యూఐడిఎఫ్ నిధులతో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ పనులకు శంకుస్థాపన

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

### నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నగరంలోని 24వ డివిజన్‌లోని గుండు హనుమాన్ టెంపుల్ సమీపంలో రూ.50 లక్షల యూఐడిఎఫ్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులోకి తీసుకు రావడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు. నగర అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు , స్థానిక కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణ రెడ్డి , జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి 24 గంటలు తాగునీరు

### రూ.300 కోట్లతో తాగునీటి ప్రాజెక్ట్

### మంత్రి కోమటిరెడ్డి







**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్:** నల్గొండ పట్టణంలోని ప్రతి డివిజన్లో సిసి రోడ్లు, డ్రైన్లతో పాటు, ప్రతి ఇంటికి 24 గంటలు తాగునీటిని అందించేందుకు చర్యలు తీసు కుంటామని రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం అయన నల్గొండ తహసిల్దార్ ..మిగతా 2లో

## శోభాయమానం దేవాలయ అలంకరణం

### అంగరంగ వైభవంగా శ్రీ ఆందోల్ మైసమ్మ బోనోత్సవాలు

### అమ్మవారికి డప్పు వాయిద్యాలతో బోనాలు, మొక్కులు సమర్పించిన భక్తులు





**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, దుండుమల్కాపురం గ్రామ పరిధి జాతీయ రహదారి పక్కన ఇలా వేల్పుగా కొలువైన శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థాన 21వ గోనొస్తవారు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ చైర్మన్, కార్య నిర్వాహణాధికారి, కమిటీ సభ్యులు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించు కుంటున్నారు. మొదటి రోజు శనివారం అమ్మవారికి అఖండ దీపారాధన, గణపతి పూజ, లలిత సహస్ర నామార్చన, ఆరగింపు ..మిగతా 2లో

## పేదోడి ఆరోగ్యంపై చిన్నచూపేలా ?



**అక్షిత ప్రతినిధి, భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ప్రభుత్వం రిఫరల్ సెంటర్‌గా మార్చేసిందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి విమర్శించారు.ఆదివారం జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఆయన ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ఆసుపత్రిలో తాగునీటి కొరత, అపరిశుభ్రమైన మరుగుదొడ్లు, రోగులకు కనీస సౌకర్యాల లేమి, ఆక్సిజన్ ప్లాంట్ సమస్య, సిబ్బంది కొరత, వైద్య సేవలపై నిర్లక్ష్యం వంటి అంశాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల ప్రారంభించిన ఎంఆర్ఐ స్కాన్ సేవలు వైద్యుల లేమితో ఇంకా అందుబాటులోకి రాకపోవడాన్ని తప్పుబట్టారు. చిన్న ఆరోగ్య సమస్యలకే రోగులను ఇతర ..మిగతా 2లో

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY

## పేదోడి ఆరోగ్యంపై చిన్నచూపేలా ?

**మొదటి పేజీ తరువాయి...**

ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని, దీంతో జిల్లా ఆసుపత్రి చికిత్సా కేంద్రంగా కాకుండా రిఫరల్ సెంటర్‌గా మారిందని విమర్శించారు. ఐదు రోజులుగా తాగునీటి సరఫరా లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పరిశుభ్రత లేకపోవడం వల్ల కొత్త ఆరోగ్య సమస్యలు తలెత్తే పరిస్థితి ఉందన్నారు. ఆసుపత్రి సమస్యలపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని ఆరోపించిన గంద్ర, తాగునీరు, పరిశుభ్రత, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, మందులు, వైద్య పరికరాలను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా జిల్లా ఆసుపత్రిని సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.రాజకీయాల కంటే ప్రజల ప్రాణాలు గొప్పవని జిల్లా ఆసుపత్రిని బలోపేతం చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి" అని గంద్ర వెంకట రమణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం..
## వార్డుల్లో సంజయ్ పాదయాత్ర



**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో 15, 16 వార్డుల్లో టీడీపీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్ చార్జి సంజయ్ ఆధ్వర్యంలో ఆదివారం పాదయాత్ర నిర్వహిం చారు. శ్రీపతినగర్‌లో పార్టీ మహిళలు మంగళహారతులతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం కాలనీల్లో పర్యటించిన సంజయ్ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ తదితర సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి వివేక్ ప్రకటిస్తున్న అభివృద్ధి పనులు క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని విమర్శించారు.శ్రీపతినగర్, దీపక్‌నగర్ ప్రాంతాల్లో ప్రధాన రోడ్లు మినహా అంతర్గత వీధులు దెబ్బతిన్నాయని, డ్రైనేజీలు అధ్వాన్నంగా ఉన్నాయని అన్నారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని, లేకపోతే మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో పోరు పాదయాత్ర చేపడతామని అన్నారు.కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎండీ షరీఫా, పట్టణ ప్రధాన కార్యదర్శి కారం రాజు, పట్టణ మహిళా అధ్యక్షురాలు జూపాక సంధ్య, పట్టణ ఉపాధ్యక్షుడు వడ్డనాల సత్యనారాయణ, మండల అధ్యక్షురాలు భూనేని సుగుణ, మున్సిపల్ ఇన్‌చార్జి కోడిపారి కవితతో పాటు బొబ్బర్ల భాగ్య, సువర్ణ, స్వప్న, జ్యోతి, విశాలాక్షి, ఉమా, అహల్య, రమ, రాజేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల-ఆకునూరు రోడ్డు పరిస్థితిపై
## ఎంపీని కలిసిన నాయకులు



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చేర్యాల పట్టణంలో ని అంగడి బజార్ నుండి ఆకునూరు కు వెళ్లే ఆర్/ బి రోడ్డు విషయం గూర్చి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని ఆదివారం చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు కొమ్ము రాజేశ్వరి మరియు మహమ్మద్ షరీఫా బేగం కలిసి చేర్యాలటి ఆకునూరు రోడ్డు పరిస్థితి గురించి పేపర్ కటింగ్ తో సహా ఎంపీ కి వివరించి, అలాగే మున్సిపల్ పాలకవర్గం చేసిన ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని ఎంపీ కి అందజేసి మీ ద్వారా రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లవలసిందిగా కోరారు. ఈ విషయంపై ఎంపీ సానుకూలంగా స్పందించి మంత్రి తో మాట్లాడడం జరిగింది.ఈమధ్య పలు అభివృద్ధి కార్యక్రమాలకు చేర్యాలకు విచ్చేసిన ఎంపీ స్వయంగా రోడ్డు దుస్థితిని కొమ్ము నర్సింగరావు చూపించడం జరిగింది. మరియు జిల్లాలో చిన్న మండలం ఐన జగదేవపూర్ పట్టణంలో ఆర్ అండ్ బి డివిజన్ కార్యాలయం ఉన్నది. ఉమ్మడి వరంగల్ జిల్లా లో పాత తాలూకా కేంద్రమైన చేర్యాల నియోజకవర్గ కేంద్రమైన చేర్యాల మండల కేంద్రంగా ఉంది. ఇలాంటి చేర్యాలలో ఆర్ అండ్ బి డివిజన్ కార్యాలయం అవసరం ఎంతైనా ఉందని, ఈ విషయమై ఎంపీ ద్వారా మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో చేర్యాల మండల మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి ఖాజా, శనిగారి బిక్షపతి, తదితరులు ఉన్నారు.

# ప్రతి ఇంటికి 24 గంటలు తాగునీరు

**మొదటి పేజీ తరువాయి...**



కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 64 మంది లబ్ధిదారులకు 64 లక్షల 7424 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్లో ఇదివరకే సిసి రోడ్లు, మురికి కాలువలు చేపట్టడం జరిగిందన్నారు. ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా తాగునీటి వాటర్ ప్లాంట్ కు 83 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేయించడం జరిగిందని, అంతేకాక మరో 300 కోట్ల రూపాయలను రాష్ట్ర ముఖ్యమంత్రి తాగునీటి కోసం పట్టణానికి మంజూరు చేశారని చెప్పారు. నల్గొండ మునిసిపాలిటీ కార్పొరేషన్ అయినందున కేంద్రం నుండి 1000 కోట్ల రూపాయల నిధులు వచ్చేందుకు అవకాశం ఉందని తెలిపారు. పట్టణంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, సన్న బియ్యం ఇస్తున్నామని, అంతేకాక ఇదివరకే 700 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని ,ఇల్లు



రానివారు సొంత స్థలాలు ఉంటే ఈ సంవత్సరం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రజా ప్రభుత్వం పేదవారిదని, అందువల్ల పేదల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, నల్గొండ పట్టణంలో రోడ్లు, డ్రైన్లు, తాగునీటితో పాటు, అన్ని రకాలుగా మంత్రి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, తహసిల్దార్ పరశురాం మాట్లాడారు.ఎంపీడీవో యాకూబ్ నాయక్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, కార్పొరేటర్ రఫీ ఉద్దీన్, పిఎసిఎస్ అధ్యక్షులు నాగరత్నం, ఇతర కార్పొరేటర్లు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు మంత్రి సాయి నగర్ లో నిర్మాణంలో ఉన్న పెద్ద డ్రైన్ పనుల పురోగతిని పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అమృత్ -2 కింద నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు మంజూరైన పనులను పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు ద్వారా అడిగి తెలుసుకున్నారు.

మంత్రి వెంట జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# శోభాయమానం దేవాలయ అలంకరణం

**మొదటి పేజీ తరువాయి...**



హారతి, మంత్ర పుష్పం,అన్నదానం వంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. రెండో రోజు ఆదివారం బోనాలు ప్రారంభోత్సవంతో పాటు చండీ హోమం శ్రీ ఆందోల్ మైసమ్మ తల్లి, శ్రీ ఉప్పలమ్మ తల్లి,శ్రీ ఎల్లమ్మ తల్లి ఉత్సవ విగ్రహముల గ్రామసేవ రథోత్సవాలు వంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

**బోనాల సమర్పించిన భక్తులు**

శ్రీ ఆందోల్ మైసమ్మ బోనొత్సవాల కార్యక్రమం సందర్భంగా పోతురాజుల విన్యాసం,శివసత్తుల పూనకాలు, డప్పు వాయిద్యాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు, మహిళలు పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించిన కుండలలో తీసుకువచ్చిన బోనాలను తలపై ఎత్తుకొని ఊరేగుతూ ఆలయానికి చేరుకొని శ్రీ ఆందోల్ మైసమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురిసి పంటలు బాగా పండించేలా చూడాలని, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మహిళలు,భక్తులు తెలిపారు.

**ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయకులు**

శ్రీ ఆందోల్ మైసమ్మ బోనొత్సవాల కార్యక్రమంలో ఆదివారం నాడు చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కాసార్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ లు పార్టీ నాయకులతో కలిసి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు.పూజా కార్యక్రమాల అనంతరం వారికి అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**బోనం సమర్పించిన దేవాలయ చైర్మన్**

శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం అమ్మవారి 21వ బోనోత్సవాల సందర్భంగా ఆదివారం ప్రభుత్వం తరఫున శ్రీ ఆందోల్ మైసమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ కంచర్ల అశ్విన్ రెడ్డి, ఆలయ ముఖ్య కార్యనిర్వాహణాధికారి సల్వాది మోహన్ బాబు లు కమిటీ సభ్యులతో కలిసి అమ్మవారికి బోనాలు, నైవేద్యం సమర్పించారు. కొమిరిశెట్టి విజయ్ కుమార్ శిరీష దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నిర్వహించారు. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ట్రాఫిక్ సిఐ నందగిరి వెంకటేష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూశారు. ఆదివారం జరిగిన పూజా కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ గిరికాటి నిరంజన్ గౌడ్, ధర్మకర్తల మండలి సభ్యులు ఈదుదుల బాబు, బేతాళ నరసింహ, సిద్దిపేట ఆనందరెడ్డి, వెంకిర్యాల శివ, బాలగోని శ్రీకాంత్ గౌడ్, బొంతల యువరాజ్, మన్నె మహేందర్ రెడ్డి, దౌడే రాజేష్, పన్నాల మహేందర్ రెడ్డి, దేప రాజీవ, పంతంగి రమేష్, జొన్నగంటి దాసు, చిట్టెంపల్లి సవిత, వల్లూరి శివప్రసాద్ శర్మ, గ్రామ ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# "జైల్ భరో" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం**



**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై , బిజెపి అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్,అఖిల భారత కిసాన్ సభ , అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘంల పిలుపు మేరకు ఆగస్టు 10న నిర్వహించనున్న దేశ వ్యాప్త "జైల్ భరో" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు.

ఆదివారం స్థానిక చౌటుప్పల్ లోని కందాల రంగారెడ్డి భవనంలో ఆగస్ట్ 10 న జరిగే జైల్ బరో కార్యక్రమం జయప్రదం కోరుతూ సి ఐ టి యు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి యండి పాషా అధ్యక్షతన మండల రౌండ్ టేబుల్ సమావేశంను నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా కల్లూరి మల్లేశం, రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు గంగదేవి సైదులు లతో కలిసి హాజరై ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ల అమలుకు నోటిపై చేస్తూ, కార్మికులు సుదీర్ఘ పోరాటాలతో సాధించుకున్న హక్కులను కాలరాసిందని,రోజువారీ పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచడం, 'హైర్ అండ్ ఫైర్' విధానాలు తీసుకురావడం, కనీస వేతనాలు, సామాజిక భద్రతను పక్కనబెట్టడాన్ని తీవ్రంగా నిరసించారు. 4 లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విదేశీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దేశీయ వ్యవసాయోత్పత్తుల ధరలు పడిపోయి రైతులు దివాళా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా పంటల వ్యయంపై 50 శాతం కలిపి మద్దతు ధరలు ఇవ్వాలని, రుణవిమోచన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని బడ్జెట్‌ను తగ్గించే కుట్రలను అడ్డుకోవాలని సూచించారు. వి బి జి రామ్ జి పథకాన్ని రద్దు చేసి పాత ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ సవరణ బిల్లు-2025ను ఉపసంహరించుకోవాలని, ఉచిత విద్యుత్ రద్దు కుట్రలను నిలిపివేయాలని, అలాగే ఆహార భద్రతా చట్టంలో పేదలకు నాణ్యమైన బియ్యం కోత విధింపు చర్యలను విరమించుకోవాలని స్పష్టం చేశారు.

దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన 'క్విట్ ఇండియా' ఉద్యమ స్ఫూర్తితో, కార్పొరేట్ పెట్టుబడిదారులు మరియు మతోన్మాదులకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు ఏకమై పోరాడాలని ఆయన కోరారు. ఆగస్టు 10న జరిగే జైల్ భరో ఆందోళనల్లో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు గోశిక కరుణాకర్, ప్రజా సంఘాల నాయకులు చీరిక సంజీవరెడ్డి, ఆకుల ధర్మయ్య, బొడ్డు అంజిరెడ్డి, చింతల సుదర్శన్, చిమకండ్ల శ్రీరాములు, బత్తుల దాసు , కాలకుంట్ల శివ, జొన్నగంటి దేవయ్య, యాట బాలరాజు, రాపోలు పద్మ, చెరుకు లక్ష్మమ్మ, శ్రీనివాస్ రెడ్డి, యాట ముత్యాలు, పబ్బతి పుల్లయ్య, తూర్పు నూరి మల్లేశం, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, ఈ కృష్ణ లు పాల్గొన్నారు.

# రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు అడిగితే "క్రిమినల్ వేస్ట్" అంటారా ?



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** రాష్ట్రంలోని 30 లక్షల మంది విద్యార్థులు తమకు రావాల్సిన రూ. 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తే వారిని "క్రిమినల్ వేస్ట్"గా అభివర్ణించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంకారానికి, విద్యార్థుల పట్ల ఆయనకున్న నిర్లక్ష్యానికి నిదర్శనం అని బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఆదివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థులు తమ హక్కులను అడిగితే అవమానించడం కాదని, వారికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యతని, ఆ బాధ్యతను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు విద్యార్థులనే నిందించే స్థాయికి దిగజారిందని విమర్శించారు. రెండున్నరేళ్లుగా విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కాలంలో విద్యా నాణ్యతను పెంచేందుకు తీసుకున్న ఒక్క సంస్కరణను అయినా చెప్పగలరా? ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమయ్యాయా? విశ్వవిద్యాలయాల్లో ఖాళీలు భర్తీ అయ్యాయా? ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించారా? స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందాయా? నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించారా? అని ఆయన ప్రశ్నించారు. సమస్యలను పరిష్కరించలేక, ప్రశ్నించే విద్యార్థులనే "క్రిమినల్ వేస్ట్"గా ముద్ర వేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అసహన వైఖరికి నిదర్శనమన్నారు. తెలంగాణ యువతను అవమానించే హక్కు ముఖ్యమంత్రికి లేదని స్పష్టం చేశారు. తక్షణమే "క్రిమినల్ వేస్ట్" వ్యాఖ్యలను ఉపసంహరించుకుని రాష్ట్ర విద్యార్థులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. అలాగే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** నగరంలోని కిసాన్ నగర్, శ్రీపురం కాలనీ, చింతకుంట, హనుమాన్ నగర్ ప్రాంతాల్లో ఆదివారం నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా బోనమెత్తి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. నగర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు,ఏపీపీ చంద్ర, సోమిడి వేణు, గాదె రూప, విప్పల సాయి జ్యోతి, గాజ రమ శివరాం, బారి అపర్ణ జితేందర్, ప్రజాప్రతినిధులు, దేవాలయ కమిటీ సభ్యులు, నాయకులు, మహిళలు, భక్తులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** నాంపల్లి మండలం, ఫకీర్ పురానికి చెందిన ముదిగొండ యాదయ్య అనే యువకుడు తీవ్ర అనారోగ్య సమస్యతో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో జూబ్లీహిల్స్ అపోలోలో మెరుగైన చికిత్స అందించి యువకుడికి పునర్జన్మ అందించిన ప్రాణదాతగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ముదిగొండ యాదయ్య అనే యువకుడి వైద్యానికి 18 లక్షల రూపాయల సహాయం అందించి అపోలో ఆసుపత్రిలో ఖరీదైన వైద్యం అందేలా చేసి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రాణదాతగా నిలిచారు. పార్టీలకతీతంగా ప్రాణాలు నిలబెడుతున్న రాజ్ గోపాల్ రెడ్డి చేసిన సేవను జీవితాంతం గుర్తుంచుకుంటామని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ లాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండడంతమ అదృష్టం అంటూ గ్రామస్తులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ 19వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాతరాజు రమేష్ ఇటీవల కాలుకు గాయమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని తెలుసుకున్న 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వర్కాల రాము గౌడ్ ఆదివారం ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వర్కాల రాము గౌడ్ మాట్లాడుతూ.. రమేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులో కూడా ఏ ఇబ్బంది వచ్చినా తాను ముందుండి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ కార్యకర్తలకు అండగా నిలవడం తమ బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు సత్యం, గుర్రం శ్రీనివాస్ నేత, ఐఎన్టీయూసీ చౌటుప్పల్ మండల బ్లాక్ అధ్యక్షుడు కంచర్ల జంగయ్య, వెల్తూరి రాజేష్, బషీర్, వర్కాల ప్రసాద్, మధు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ పరిధిలోని శ్రీ ఆందోల్ మైసమ్మ బోనాల మహోత్సవ కార్యక్రమంలో ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదల పావని రమేష్ గౌడ్ దంపతులు, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కంచర్ల అశ్విన్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీలో చేరికలు

### 62వ డివిజన్ అధ్యక్షులు మేకల శ్రావణ్ యాదవ్



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 62వ డివిజన్ పరిధిలోని సోమిడి హనుమాన్ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీజేపీ డివిజన్ అధ్యక్షులు మేకల శ్రావణ్ యాదవ్ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా పార్టీ అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, మాజీ జిల్లా పార్టీ అధ్యక్షురాలు రావు పద్మా రెడ్డి సమక్షంలో ఆదివారం బీజేపీలో చేరడం జరిగింది.

ఈ సంధర్భంగా సంతోష్ రెడ్డి , రావు పద్మారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలో మన ఓరుగల్లు ప్రాంతానికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాల నిధులు కేటాయించి వరంగల్ ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని తెలియజేసారు.

కాజీపేట్‌లో రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, మామునూర్ ఎయిర్ పోర్ట్, నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కు నిధులు, ఇంకా అనేక అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు.

పార్టీలో చేరిన వారిలో జక్కుల రాజు యాదవ్, జక్కుల రంజిత్, రమేష్, ఆదిత్య, కాయిత రాజ్ కుమార్, సాయి కృష్ణ, జంపుల్, అభినవ్ ఉన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సంపత్ రెడ్డి, అరణ్య రెడ్డి, అనిల్ యాదవ్, 62వ డివిజన్ ప్రధాన కార్యదర్శి కాయిత వేణు గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10న జరిగే "జైల్ భరో"ను జయప్రదం చేయండి...

### సిర్పంగి స్వామి తెవ్యకా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు...



**వలిగొండ/ అక్షిత న్యూస్:** నాటి స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరిలూదిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకునేందుకు 2026 ఆగస్టు 10వ తేదీన జరిగే జైల్ భరో'ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు. ఆదివారం రోజున మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో "జైల్ భరో" కార్యక్రమ విజయవంతం కోసం ముద్రించిన కరపత్రాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతూ నయా ఉదారవాద సంస్కరణలు అమలు చేస్తుందన్నారు. ఈ రకంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆగస్టు 10వ తేదీన జిల్లా కలెక్టరేట్ల ముందు జైల్ భరో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మికులు, రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు వాకిటి వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి,సిఐటియు హమాలి నాయకులు వడ్లకొండ శంకరయ్య, నాయకులు ఈర్ల రమేష్, రాములు,యాదగిరి, మారబోయిన సతీష్, ప్రశాంత్, వడ్డేమాన్ వెంకటయ్య, లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసానికి నిలువెత్తు చిరునామా

# సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

### ప్రజా సమస్యల పరిష్కారానికి నా వంతు చేయూత అందించడమే నా బాధ్యత... ప్రతి సమస్యకు సాధ్యమైన పరిష్కారం చూపడమే నా ధ్యేయం..

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** ప్రజలకు ప్రతి ఆపద సమయంలో అండగా నిలుస్తూ, సేవా కార్యక్రమాల ద్వారా విశ్వాసాన్ని చూరగొంటున్న.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్- సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ని ఆమనగల్ పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలోనియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు,ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిసి తమ తమ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు సంబంధించిన వినతిపత్రాలను అందజేశారు,



ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న వివిధ సామాజిక అవసరాలు,పేద కుటుంబాల ఇబ్బందులు, విద్య,వైద్య సహాయం, అత్యవసర ఆర్థిక సహాయం, గ్రామాభివృద్ధికి సంబంధించిన త్రాగునీటి వాటర్ ప్లాంట్ల నిర్మాణాలు,దేవాలయాల అభివృద్ధి తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి తన సహకారంతో గ్రామాల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు,ప్రజల వినతులను స్వీకరించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమస్యల స్వరూపాన్ని తెలుసుకుని,సాధ్యమైనంత మేరకు తన సొంత నిధులతో పాటు ఐక్యత ఫౌండేషన్ ద్వారా సహాయం అందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు భరోసా కల్పించారు,ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రజా సమస్యల పరిష్కారానికి నా వంతు చేయూత అందించడమే నా బాధ్యత, ప్రతి సమస్యకు సాధ్యమైన పరిష్కారం చూపడమే నా ధ్యేయం, ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం కోసం ఎప్పటికప్పుడు వారి మధ్య ఉంటూ,చేతనైన ప్రతి సహాయం అందిస్తాను, ప్రజల సంతోషమే నాకు నిజమైన సంతృప్తి, వారి ఆశీర్వాదాలే నాకు అతిపెద్ద బలం."అని అన్నారు ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి, నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామాల అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందిస్తూ సమాజానికి అండగా నిలుస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవా తత్వాన్ని ఈ సందర్భంగా ప్రజలు అభినందిస్తూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు,యువకులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నందివనపర్తిలో అవేర్ మాధవన్‌జీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మొహబ్బాత్ నగర్ గ్రామంలో ఉన్న మాధవంజి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో..యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో భగవతిపురంలోని అవేర్ మాధవన్‌జీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ సంస్థ యజమాన్యం 31-07-2026న ఉచిత మెగా ఆరోగ్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని అవేర్ గ్రూప్ వ్యవస్థాపక చైర్మన్ పూజ్య మాధవన్‌జీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నెదర్లాండ్స్‌కు చెందిన ప్రఖ్యాత విద్యావేత్త డాక్టర్ బ్రామ్ వాన్ లూవీన్ అతిథిగా విచ్చేసి శిబిరాన్ని సందర్శించి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా సుమారు 200 మంది వృద్ధులు, మహిళలు, పురుషులు గ్రామస్థులు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకుని అవసరమైన మందులను పొందారు. ప్రధాన వైద్యురాలు డాక్టర్ ఆషికా రెడ్డి, శిశు వైద్య నిపుణులు డాక్టర్ కార్తీక్, అత్యవసర గాయాల చికిత్స నిపుణులు డాక్టర్ చందన్ రోగులను పరీక్షించి వైద్య సేవలు అందించారు. మాధవన్‌జీ నర్సింగ్ కళాశాల విద్యార్థులు రోగులకు నర్సింగ్ సేవలు అందించడంతో పాటు రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షిస్తూ విశేష సేవలందించారు. ఈ సందర్భంగా మాధవన్‌జీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడం అవేర్ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అవసరమైన రోగులకు భగవతిపురంలోని మాధవన్‌జీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడంతో పాటు అవసరమైన తదుపరి వైద్య చికిత్సను కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ శిబిరం విజయవంతం కావడంలో అవేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. వరుణ్, అవేర్ ఎస్టేట్ మేనేజర్ వెంకన్న, అవేర్ హాస్పిటల్ ప్రమోషనల్ మేనేజర్ మహేంద్ర, ప్రసాంత్ ఇతర సిబ్బంది విశేషంగా కృషి చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్. విజయ్ కుమార్, గ్రామ పెద్దలు బి. మోహన్, ఎస్. అరవింద్, ప్రజాప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ ఉద్యోగాల్లో జిల్లా నిరుద్యోగ యువతకు అన్యాయం

### ఏఐవైఎఫ్




**వలిగొండ/అక్షిత న్యూస్:** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ కొలువుల్లో యాదాద్రి జిల్లా యువతకు అన్యాయం జరిగిందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ అన్నారు. ఈ సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) వలిగొండ మండల సమితి సమావేశం మేడి దేవేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఏల్లంకి మహేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జూలై 29న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి పోలీసు రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ లో కోడ్ నెంబర్ 21 సివిల్ కానిస్టేబుల్ మరియు కోడ్ నెంబర్ 22 ఏఆర్ కానిస్టేబుల్ జాబితాలో యాదాద్రి భువనగిరి జిల్లా (ఖాళీలు)లేకపోవడం వల్ల జిల్లాకు సంబంధించిన నిరుద్యోగుల్లో ఆందోళన మొదలైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 317 జీవో ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా,రాచకొండ పరిధిలో ఉండేది నల్గొండ సూర్యాపేట ఇతర జిల్లాలకు చెందిన పలువురు కానిస్టేబుళ్లు యాదాద్రి జిల్లాలో విధులకు కేటాయించబడ్డారు ఈ కేటాయింపు పారదర్శకంగా జరగలేదన్నారు. అనంతరం ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి యాదాద్రి భువనగిరి జిల్లాను రాచకొండ కమిషనరేట్ పరిధి నుండి వేరు చేసి 6నెలలు గడుస్తున్నప్పటికీ ఇతర జిల్లాలకు చెందిన కానిస్టేబుల్ లను వారు సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేయకపోవడం వల్ల నల్లగొండ సూర్యపేట జిల్లాలో గణనీయమైన ఖాళీలు ఏర్పడ్డాయి కానీ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఖాళీలు లేకుండా పోయింది. జిల్లాకు చెందిన నిరుద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. వెంటనే ఇతర జిల్లాల నుంచి వచ్చిన కానిస్టేబుళ్లను సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేసి వాస్తవిక ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ వెయ్యాలని ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండి నయీమ్, వలిగొండ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, మండల సహాయ కార్యదర్శి గుండె గాని నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కనక బోయిన నందు, కార్యవర్గ సభ్యులు సంఘీ కృష్ణ, కన్నెబోయిన శివ సాయి, ఫణి ధర్, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల కండ్లల్లో వెలుగులు నింపుతున్న
# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**15 ఉచిత కంటి వైద్య శిబిరాలు, 11654 మందికి కంటి పరీక్షలు,2490 మందికి కంటి ఆపరేషన్లు, 5272 మందికి కండ్లజోళ్ల పంపిణీ...**

**ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా నిరుపేద వృద్ధుల కండ్లలో వెలుగులు...**

**16వ ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన...**



**చౌటుప్పల్ / అక్షిత న్యూస్:** మునుగోడు నియోజకవర్గంలో కంటి విప్లవం కొనసాగుతోంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యలతో బాధపడొద్దని, ప్రతి ఒక్కరికి కంటి సమస్య లేకుండా చేయించి నాణ్యమైన చూపును అందించాలనే ముందుచూపుతో తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శ్రీకారం చుట్టారు.దాంట్లో భాగంగానే ఆదివారం 16 వ, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడులోని క్యాంపు కార్యాలయం ఆవరణలో నిర్వహించారు.కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మునుగోడు నియోజకవర్గ ముఖ్యనాయకులు ఈ 16వ, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంబించారు.

ఇప్పటివరకు 15 విడతలుగా ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 11654 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 2490 మంది కి కంటి ఆపరేషన్లు పూర్తిచేసి 5272 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు.

మునుగోడు మండల ప్రజలకు మునుగోడు లో




నిర్వహించి న మొదటి విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 216 మందికి, 2వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 108 మందికి, చండూరు మున్సిపాలిటీ ప్రజలకు మునుగోడులో నిర్వహించిన 3వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 129 మందికి, నాంపల్లి మండలప్రజలకు నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన 4వ, విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 229 మందికి, మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన 5వ, విడత కంటి వైద్య శిబిరంలో 171 మందికి, చూండురు మండల ప్రజలకు చండూరు మండలం బంగారి గడ్డలో నిర్వహించిన 6వ, విడత వైద్యశిబిరంలో 198 మందికి, ఘట్టుప్పల్ మండల కేంద్రంలో ఘట్టుప్పల్ మండల ప్రజలకు నిర్వహించిన 7వ విడత వైద్య శిబిరంలో 65 మందికి, నారాయణ్ పూర్ మండలంలో నిర్వహించిన 8 వ, విడత వైద్య శిబిరంలో 132 మందికి, చౌటుప్పల్ మున్సిపాలిటీలో నిర్వహించిన 9వ, విడత వైద్య శిబిరంలో 82 మందికి, చౌటుప్పల్ మండలంలో నిర్వహించిన 10వ, విడత వైద్య శిబిరంలో 160 మందికి, మునుగోడు లో మునుగోడు, ఘట్టుప్పల్ మండలాల ప్రజలకు నిర్వహించిన 11వ, విడత వైద్య శిబిరంలో 257 మందికి, మునుగోడు క్యాంపు కార్యాలయం ఆవరణలో చూండరు మున్సిపాలిటీ చండూరు మండల ప్రజలకు నిర్వహించిన 12 వ, విడత వైద్య శిబిరంలో 223 మందికి, మునుగోడు క్యాంపు కార్యాలయ ఆవరణలో నాంపల్లి మండల ప్రజలకు నిర్వహించిన 13 వ, వైద్య శిబిరంలో 228 మందికి, మరి గూడ మండల కేంద్రంలో మర్రిగూడ మండల ప్రజలకు నిర్వహించిన 14వ విడత వైద్య శిబిరంలో 127 మందికి, చౌటుప్పల్ లో చౌటుప్పల్ మండల, పట్టణ ప్రజలకు నిర్వహించిన 15 విడత వైద్య శిబిరంలో 1210 మందికి కంటి పరీక్షలు జరిపి 165 మందికి కంటి ఆపరేషన్లను పూర్తి చేశారు.

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి తల్లి, ప్రతి తండ్రి కి పెద్దకొడుకుగా మారి కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తున్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడకుండా ఉండాలని ప్రణాళిక రూపొందించారు.ఆ ప్రణాళికలో భాగంగానే 10 పదివేల మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించేలా టార్గెట్ పెట్టుకున్నారు.

దీనిలో భాగంగానే 16వ. విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో 415 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 157 మంది ఆపరేషన్లకు ఎంపికయ్యారు.ఆపరేషన్లకు ఎంపికైన వారి హైదరాబాద్ నానక్ రాంగూడ లోని శంకరా కంటి ఆసుపత్రికి శస్త్ర చికిత్సకు పంపించారు. ఎమ్మెల్యే మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన మాతృమూర్తి పేరుమీద చేస్తున్న కంటి వైద్య సేవలకు నియోజకవర్గ వ్యాప్తంగా హాజరైన ప్రజలు, వృద్ధులు సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, కౌన్సిలర్లు,వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్యాలలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు....



**మల్యాల అక్షిత ప్రతినిధి:** మల్యాల మండల కేంద్రంలో ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలు అత్యంత ఆనందోత్సాహాల మధ్య వైభవంగా జరిగాయి. మండలంలోని యువకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆదివారం ఉదయం మండల పరిషత్ చౌరస్తా సమీపంలో యువకులు పెద్ద ఎత్తున చేరుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడి చేశారు. స్నేహం యొక్క విశిష్టతను కొనియాడుతూ ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని సంతోషాన్ని పంచుకున్నారు.ఈ వేడుకల్లో సర్పంచ్ ఆదిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క అనిల్, ఎంపీఓ మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జీవితంలో స్నేహబంధం చాలా పవిత్రమైనదని, కష్టసుఖాల్లో తోడుగా నిలిచేదే నిజమైన స్నేహమని పేర్కొన్నారు. యువత మంచి మార్గంలో పయనిస్తూ, సమాజ శ్రేయస్సుకు కట్టుబడి ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘుబాబు, హనుమంతు, మాక్య లక్ష్మణ్, హరినాథ్, మల్లేశం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంహైవే అయ్యా సాగరంలో ఆధునిక ఈ.వి . చార్జింగ్ సెంటర్ మరియు కేఫ్ సెంటర్ ప్రారంభం

**ముఖ్య అతిథులు కడ్తాల్ మాజీ జెడ్పిటి, జర్పుల దశరథ్ నాయక్**

**స్థానిక సర్పంచ్ శీను నాయక్...ఆమనగల్ కౌన్సిలర్ పాపిశెట్టి రాము**



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** ఆమనగల్ మండలం అయ్యా సాగర్ గేట్ దగ్గర శ్రీశైలం హైవే లో ఈ.వి,ఎలక్ట్రానిక్ వెహికల్ చార్జింగ్ సెంటర్ఢ కేఫ్ సెంటర్ ఏర్పాటు చేసిన నిర్వాహకుడు లావుడియా రామకృష్ణ కు అభినందించి ఈ వి సెంటర్ ను ప్రారంభించిన జర్పుల దశరథ్ నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ హితమైన తక్కువ ఖర్చుతో కూడిన ప్రయాణాన్ని ప్రజలకు అందుబాటులోకి తెస్తూ శ్రీశైలం హైవే అయాసాగర్ దగ్గర ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ వెహికల్ చార్జింగ్ సెంటర్ ప్రారంభించడం జరిగిందని ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీశైలం హైవే మార్గంలో ప్రయాణించే వాహనదారులకు ఎంతో ఉపయోగకరంగా ఈవి ఎలక్ట్రానిక్ వెహికల్ చార్జింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే కేఫ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వాహనదాలకు చార్జింగ్ సమస్యలు తలెత్తకుండా ప్రయాణం మరింత సులభతరం చేసేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందని కేఫ్ సెంటర్ కూడా ప్రారంభించడం జరిగిందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీను నాయక్ మాజీ సర్పంచ్ రాములు ఆర్యవైశ్య నాయకులు మరియు కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న నాయకులు కోట్యా సోమ్లా రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లోకేశ్వరంలో 'సర్ ' ప్రవాస్ఓటర్ల
# జాబితాపై బీజేపీ, సంఘ్ పరివార్ సమీక్ష...

**లోకేశ్వరం, ఆగస్టు 2 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రం లో ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మండల ప్రవాస్ ఇన్చార్జి కేశెట్టి అశోక్ కుమార్,పిలుపునిచ్చారు. 'సర్'ప్రవాస్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన లోకేశ్వరం మండల కేంద్రంలో పర్యటించి, బీజేపీ అనుబంధ సంస్థలు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ కల్లూర్ ఖండ్ కార్యవాహ్ నాగేశ్వర్,గ్రామ వికాస్ ప్రముఖ్ (విశ్రాంత



ఉపాధ్యాయులు)సంటన్న, సంపర్క్ ప్రముఖ్ రెడ్డిశెట్టి శ్రీనివాస్,వ్యవస్థా సహ ప్రముఖ్ లక్ష్మణ్,లతో కలిసి ఓటరు జాబితా నమోదు, మార్పులు-చేర్పుల ప్రక్రియపై విస్తృతంగా సమీక్షించారు.అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్లుగా నమోదు చేయించే బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్ల రమేష్, కుంటాల మండల ప్రధాన కార్యదర్శి సాయి సూర్యవంశీ, లోకేశ్వరం మండల ప్రధాన కార్యదర్శి కొండాపురం రాజశేఖర్, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు...

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం ఆర్థిక సహాయం అందించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి మండలంలోని వెంకటాపూర్ గ్రామం మాయని రాములమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న మృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ సుగుణ రాజు గ్రామ అధ్యక్షులు యాదయ్య గౌడ్,ఎస్సీ మండల అధ్యక్షులు పోతుగంటి నరేందర్, నిరంజన్,పాండు,బాలరాజు, నర్సిహ్మ,రమేష్,శ్రీను, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కొండూరులో సిపిఎం గ్రామ శాఖ సమావేశం...



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మండలం, పెద్ద కొండూరులో ఆదివారం సిపిఎం గ్రామ శాఖ సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం శాఖ కార్యదర్శి జక్కిడి రమణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. సమాజంలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు, విద్యార్థులు,యువతలో అధ్యయన ఆసక్తి పెంచేందుకు గ్రామాల్లో విజ్ఞాన కేంద్రాల గ్రంథాలయాలు ఏర్పాటు కాలానుగుణ అవసరమని అన్నారు.

మండల వ్యాప్తంగా నెలకొన్న యూరియా కొరతపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామానికి సంబంధించిన ఎరువుల దుకాణం ద్వారా అదే గ్రామ రైతులకు మాత్రమే యూరియా పంపిణీ చేయాలని, ఇతర గ్రామాలకు యూరియాను తరలించకుండా వ్యవసాయ శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల వారీగా పంపిణీ వ్యవస్థను అమలు చేస్తే యూరియా కొరతను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని స్థానిక సమస్యలపై చర్చించి, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ జక్కడి రాంరెడ్డి, మండల కమిటీ సభ్యులు జక్కడి దేవేందర్ రెడ్డి, మాజీ గ్రామ శాఖ కార్యదర్శి జక్కిడి బాల్‌రెడ్డి, మోహన్ రెడ్డి, గూడూరు మురళి రెడ్డి, సంజీవ్, రమేష్ గండని లక్ష్మీపతి పల్లె మధు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల నాగేశ్వరావును మర్యాదపూర్వకంగా కలిసిన పబ్బు రాజు గౌడ్



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుని నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ,కాంగ్రేస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ లు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో మునుగోడు నియోజవర్గ సమస్యలపై చర్చించడంతో పాటు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించినట్లు తెలిపారు.

# కొమురవెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం

### ఆగస్టు 5లోపు మండల కమిటీలు

### ఆగస్టు 15లోపు గ్రామ కమిటీలు పూర్తి చేయాలి

### డీసీసీ అధ్యక్షురాలు తూమ్ముంట ఆంక్ష రెడ్డి



**కొమురవెల్లి అక్షిత న్యూస్:** కొమురవెల్లి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో కొమురవెల్లి,చేర్యాల, చేర్యాల టౌన్,దూల్మిట్ట, మద్దూరు మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులుపాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిద్ధిపేట జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తూమ్ముంట ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ, పార్టీని గ్రామస్థాయి నుంచిమరింత బలోపేతం చేయడానికి ప్రతి నాయకుడు,కార్యకర్త అంకిత భావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఆగస్టు5వ తేదీలోపు మండలకమిటీలను,అలాగే ఆగస్టు 15వ తేదీలోపు గ్రామ కమిటీలను పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా,పార్టీ కోసం నిజాయితీగా,కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకే సంస్థాగతంగా ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. కార్యదర్శి స్థాయిలో ఉన్ననాయకుడు సమర్థవంతంగా పనిచేస్తే ఆయనకు వైస్ ప్రెసిడెంట్‌గా పదోన్నతి కల్పిస్తామని,అలాగే వైస్ ప్రెసిడెంట్ హోదాలో ఉన్న వారు పార్టీ కోసం ఆశించిన స్థాయిలో పనిచేయకపోతే వారిని తిరిగి కార్యదర్శి పదవికి డిమోషన్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. పార్టీ పదవులు కేవలం హోదాల కోసం కాకుండా బాధ్యతగా భావించి పనిచేయాలని సూచించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని,ప్రజలకు వాటిపైపూర్తి స్థాయిలో అవగాహనకల్పించాలని, ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేయాలని పార్టీనాయకులకుదిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలోకొమురవెల్లి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్,సనాది భాస్కర్, కార్యదర్శిచెరుకురమణా రెడ్డి,చేర్యాల,చేర్యాలటౌన్, దూల్మిట్ట,మద్దూరుమండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సిద్ధిపేట జిల్లా ప్రధానకార్యదర్శులు, కార్యదర్శులు,సీనియర్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

### మడేలేశ్వర స్వామి దేవాలయంలో నూతన బోర్

# ప్రారంభించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ అక్షిత న్యూస్:** కరీంనగర్ నగరంలోని చింతకుంట మడేలేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన బోర్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, దేవాలయానికి వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం మెరుగుపడేలా ఈ బోర్ ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నగరపాలక సంస్థ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గడ్డి ప్రదీప్, గాజ శివరాం

రాచకొండ కిట్టు , భూక్య తిరుపతి నాయక్ , గంగాధర శ్రీనివాస్ ,రాచకొండ కొమురయ్య, పూసల సంపత్ ,జుట్ట వేణి రేణు, గుంజేటి శివకుమార్, రాచకొండ శ్రీనివాస్ ,రజక సంఘం నాయకులు మరియు కులస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా అమెరికన్ తెలుగు అసోసియేషన్ 19వ మహాసభలు

### పాల్గొన్న జిడబ్ల్యూఎంసి 60వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్, ఎన్నారై సెల్ రాష్ట్ర కో కన్వీనర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్




**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం, బాల్టిమోర్ లో నిర్వహించిన అమెరికన్ తెలుగు అసోసియేషన్ 19వ మహాసభల్లో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు తో కలిసి ఎన్నారై సెల్ రాష్ట్ర కో కన్వీనర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ పాల్గొన్నరు.

ఈ సందర్భంగా ప్రవాస తెలుగు ప్రజలు, సంఘ ప్రతినిధులు, ప్రముఖులతో ఆత్మీయంగా సమావేశమై ముచ్చటించారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణకు అమెరికన్ తెలుగు అసోసియేషన్ చేస్తున్న సేవలను అభినందిస్తూ, తెలంగాణ అభివృద్ధిలో ప్రవాస భారతీయుల భాగస్వామ్యం మరింత పెరగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి ఎన్.ఆర్.ఐ సెల్ రాష్ట్ర కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి , బిజెపి రాష్ట్ర కోశాధికారి వాసుదేవ రావు , జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగా రెడ్డి, సంఘ ప్రతినిధులు, అమెరికాలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రవాస తెలుగు ప్రజలు, ప్రముఖులు, పాల్గొన్నారు.

# భారతదేశ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్న అమెరికా

### ట్రంప్‌కు లొంగిపోయిన దేశ ప్రధాని మోదీ

### సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు






**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** సిపిఎం రామన్నపేట మండల రాజకీయ శిక్షణా తరగతుల రెండవ రోజు కార్యక్రమం ఎంజీ గార్డెన్‌లో ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు “ప్రస్తుత రాజకీయ పరిణామాలు” అనే అంశంపై రాజకీయ తరగతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచ రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థపై అమెరికా సామ్రాజ్యవాద విధానాలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. ప్రపంచంలోని చమురు సంపద కలిగిన దేశాలపై ఆధిపత్యం సాధించడం, తమ ప్రయోజనాలకు అనుకూలంగా లేని ప్రభుత్వాలపై రాజకీయ, ఆర్థిక ఒత్తిళ్లు తీసుకురావడం అమెరికా విధానంగా మారిందని పేర్కొన్నారు. అమెరికా విధానాలకు అనుగుణంగా భారత ప్రభుత్వం వ్యవహరిస్తోందని, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తలొగ్గారని ఆయన విమర్శించారు. ఈ విధానాల ప్రభావంతో భారతదేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతులు--కార్మికులపై పెరుగుతున్న భారం వంటి పరిణామాలు ప్రజల జీవన ప్రమాణాలను దిగజార్చుతున్నాయని అన్నారు.

దేశ ప్రజల ప్రయోజనాలను కాపాడే స్వతంత్ర ఆర్థిక విధానాలను అమలు చేయాలని, ప్రజాస్వామ్య, లౌకిక విలువలను పరిరక్షించేందుకు వామపక్ష శక్తులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

**విద్యా,వైద్యాన్ని గాలికొదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి**

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలను ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ అన్నారు. సిపిఎం రామన్నపేట మండల రాజకీయ శిక్షణా తరగతుల రెండవ రోజు నిర్వహించిన సమావేశంలో ఆయన “రాష్ట్ర రాజకీయ పరిస్థితులు -- ప్రజా సమస్యలు” అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ విద్య, వైద్య రంగాలపై తగిన శ్రద్ధ, నిధులు, సిబ్బంది నియామకాలు లేకపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో గత నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్వహించిన సర్వేలో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయులు, వైద్యులు, సిబ్బంది ఖాళీలు, తాగునీరు, మరుగుదొడ్లు, మందులు, వైద్య పరికరాల కొరత వంటి అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ఈ సమస్యలు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బందిని నియమించడం, అన్ని రకాల వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమానికి విద్య, వైద్యం పునాది రంగాలని, వాటిని బలోపేతం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ రాజకీయ శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్ గా బొడ్డుపల్లి వెంకటేశం వ్యవగారించిగా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, బోయిని ఆనంద్, కందుల హనుమతు, కల్లూరి నగేష్, జంపాల అండాలు, మండల కమిటి సభ్యులు గొరిగే సోములు, గన్నెబోయిని విజయభాస్కర్,నాగటి ఉపేందర్, ఎండీ రషీద్,బావండ్లపల్లి బాలరాజు,ఆవనగంటి నగేష్,తోలుపునూరి శ్రీనివాస్, మేడి గణేష్, కార్యదర్శులు అంబటి మల్లారెడ్డి,మునికుంట్ల లెనిన్, పులి బిక్షం,అవనగంటి రవీందర్,గంగాదేవి మల్లేష్, అప్పం సురేందర్, మెట్టు శ్రవణ్ కుమార్,మేడి ముకుంద,శానాగొండ రాము, పుట్టల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవంగర ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా దుర్శోజు రాజశేఖర్

### ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం

### జర్నలిస్టుల సంక్షేమం, ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ



**పెద్దవంగర, ఆగస్టు 2 అక్షిత ప్రతినిధి:** పెద్దవంగర ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్టు దుర్శోజు రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో నిర్వహించిన ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీలో గౌరవ అధ్యక్షుడిగా రంగు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా సుంకరి ఓంకార్, ఉపాధ్యక్షుడిగా చట్టు యాకన్న, కోశాధికారిగా బారీ విక్రమ్, కార్యదర్శులుగా జాటోత్ దామోదర్, జాటోత్ సుధాకర్, ఒరిగంటి సైదులు ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దుర్శోజు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి సుంకరి ఓంకార్ మాట్లాడుతూ అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఎలాంటి జాప్యం లేకుండా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని కోరారు.

ప్రెస్ క్లబ్ అభివృద్ధి, జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన విలువల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. యువ జర్నలిస్టులకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తూ, సభ్యులందరినీ కలుపుకొని ప్రెస్ క్లబ్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు జర్నలిస్టుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అలాగే సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా అవగాహన కార్యక్రమాలను కూడా చేపడతామని వెల్లడించారు.

# మృతుని కుటుంబానికి ధ్యాప నిఖిల్ రెడ్డి ఆర్థిక చేయూత



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** ఊర్కొండ మండలంలోని ఊరుకోండపేట గ్రామానికి చెందిన పోలే పెద్ద రామయ్య (80)అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా 5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఊరుకొండపేట ఆంజ నేయస్వామి దేవాలయ చైర్మన్ చింతల మనోహర్ రెడ్డి గ్రామ 9వ వార్డు సభ్యులు కప్పెర సురేందర్, దేవాలయ ధర్మకర్త రాజేష్ కాంగ్రెస్ నాయకులు రమేష్ ,ఆంజనేయులు మల్లేష్ ,శ్రీను,నరసింహ, భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మట్టాను మర్యాదపూర్వకంగా కలిసిన జిఎం ఎస్. వెంకటా చారి



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** స్థానిక సత్తుపల్లి పట్టణం లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యురాలు మట్టా రాగమాయి దయానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా , పూలబొకే తో సత్కరించారు సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి సింగరేణి ఏరియా అభివృద్ధి , ఉద్యోగుల సంక్షేమం , సత్తుపల్లి నియోజకవర్గానికి సింగరేణి సంస్థ ద్వారా అందించే పలు సంక్షేమ కార్యక్రమాలు , అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం బొల్లం శ్రీనివాస్ , జే.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ , కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ సునీల్ వర్మ తదితరులుపాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి ఫెన్సింగ్ తొలగించారు..

### వారిపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేయాలి,ఆకుల సతీష్ టీమ్..






**కుత్బుల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కుత్బుల్లాపూర్ మండల పరిధిలో సర్వే నంబర్--23, పెద్ద బషీర్‌బాద్‌లో ట్రాఫిక్ డీసీపీ కార్యాలయం కోసం కేటాయించిన విలువైన రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని మైసా కన్స్ట్రక్షన్స్ సంస్థ అక్రమంగా అప్రోచ్ రోడ్డుగా వినియోగిస్తున్న విషయంపై గత జూన్ నెలలో ఆకుల సతీష్ టీమ్ ఫిర్యాదు చేసింది. ఆ ఫిర్యాదు మేరకు కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు జూన్ 25న సంబంధిత భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టారు. అయితే, నిన్న రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆ ఫెన్సింగ్‌ను తొలగించినట్లు తెలిసిందని, దీనికి మైసా కన్స్ట్రక్షన్స్‌కు సంబంధం ఉందని ఆకుల సతీష్ టీమ్ ఆరోపించింది. ప్రభుత్వ భూమిని అక్రమంగా అప్రోచ్ రోడ్డుగా వినియోగించేందుకు చేసిన ప్రయత్నాలు, అలాగే ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను తొలగించడం తీవ్రమైన ఉల్లంఘన అని ఆకుల సతీష్ టీమ్ పేర్కొంది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేయాలని, తొలగించిన ఫెన్సింగ్‌ను పునరుద్ధరించి రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని పూర్తిస్థాయిలో రక్షించాలని, అలాగే గతంలో కేటాయించిన విధంగానే ఆ స్థలాన్ని ట్రాఫిక్ డీసీపీ కార్యాలయం నిర్మాణానికి వినియోగించేలా ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ టీమ్ డిమాండ్ చేసింది.

## అమీర్ పేట్‌లో బోనాల ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్

### గజమాలతో ఘన స్వాగతం పలికిన నాయకులు కార్యకర్తలు అభిమానులు



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్ పేట్ గ్రామంలో... గ్రామ శాఖ అధ్యక్షులు మంచంపల్లి వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, ఆధ్వర్యంలో.. బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి.. ముఖ్య అతిథిగా.. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయడం జరిగింది.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆషాఢ మాసం సందర్భంగా వివిధ గ్రామాలలో మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు మహేశ్వరం నియోజకవర్గంలో పలు గ్రామాలలో భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మంచంపల్లి వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, సీనియర్ నాయకులు అంజయ్య, వర్కల యాదగిరి గౌడ్ వాడు సభ్యులు, దప్పు జనార్దన్, ఎండి షఫీ, మంచినీళ్ల శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల మహేశ్వరం మండల్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ రఘుపతి, కడల భాస్కర్, మహేశ్వరం నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎర్ర చంద్రమోహన్, బసవ యాదయ్య, మండల అధ్యక్షులు , సర్పంచులు ఉప సర్పంచులు, మండల సీనియర్ నాయకులు చిక్కిరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులుగా ఎర్ర అనుదీప్ కుమార్ నియామకం



**తుంగతుర్తి, అక్షిత ప్రతినిధి:** ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టియుసి) తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులుగా ఎర్ర అనుదీప్ కుమార్ నియమితులయ్యారు. ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి సూచనలతో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ తెలిపారు. జిల్లాలో మండల కమిటీల ఏర్పాటు మరియు బలోపేతంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి చక్కయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బూర్గుల వెంకన్నలు కలిసి ఎర్ర అనుదీప్ కుమార్‌కు నియామక పత్రాన్ని అధికారికంగా అందజేశారు. కార్మికుల సమస్యలపై పోరాడుతా: అనుదీప్ కుమార్ ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఎర్ర అనుదీప్ కుమార్ మాట్లాడుతూ.. తనకు ఈ కీలక బాధ్యతను అప్పగించిన ఐఎన్‌టియుసి జిల్లా నాయకత్వానికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల పిలుపు మేరకు కట్టుబడి ఉంటూ, పూర్తి నియమ నిబద్ధతతో ఐఎన్‌టియుసి బలోపేతానికి శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా సామాజిక మాధ్యమాల ప్రతినిధి శివరాత్రి గోపి, సూర్యాపేట జిల్లాకు చెందిన పలువురు కార్మిక సంఘం ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వల్ప వర్షానికి చెరువులను తలపిస్తున్న గుంతలు

### సమస్యల వలయంలో మంతుర్తి ఐలయ్య నగర్ కాలనీ

### డ్రైనేజీ సౌకర్యం లేక తీవ్ర అవస్థలు

### పట్టించుకోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు





**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** కాజీపేట పట్టణం మంతుర్తి ఐలయ్య నగర్ కాలనీలో డ్రైనేజీ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో కనీస సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలు ఏర్పడి ఏళ్ళు గడుస్తున్నా నేటికీ రోడ్,డ్రైనేజీ సౌకర్యాలు కరువయ్యాయి. మురికి నీరు బయటకి పోవడానికి ఎటువంటి సౌకర్యం లేక ఇతర ప్రాంతాల నుంచి వచ్చే నీరు కాలనీలోనే నిలిచి పోవడంతో ఖాళీ ప్రదేశాలు నీటిమడుగులుగా మారుతున్నాయి. మురికినీరు ఖాళీ ప్రదేశంలో నిలిచి పోవడంతో ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవు తున్నారు. మురుగు నీటి వల్లన ప్రజలు దోమకాటుకు గురై డెంగ్యూ,మలేరియ వచ్చే వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**రోడ్డు అస్తవ్యస్తంగా ఏర్పాటు, కొలతలలో తేడా**

కాజీపేట నుండి సోమిడి మెయిన్ రోడ్డు ఆనుకొని ఉన్న ఈ కాలనీలో కాలనీ బోర్డు నుండి 30 ఫీట్స్ రోడ్ ను గతంలో ఏర్పాటు చేశారు. ఇదే విధంగా పైకి కూడా రోడ్డు వెడల్పు ఏర్పాటు చేయకుండా తగ్గించి వేశారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు కూడా రోడ్డుకు ఇరువైపులా సమానంగా రోడ్డును విభజించి వేయకుండా ఒక భాగం వైపు మాత్రమే రోడ్డు పనులు చేపట్టారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రణాళిక ప్రకారం రోడ్డు, డ్రైనేజీ పనులు చేపట్టకుండా ఇష్టారితిన వ్యవహరించడం ఎవరికి వారే ఏర్పాటు చేసుకోవడం,తూతూ మంత్రంగా ఏర్పాటు చేసిన సౌకర్యాలు కూడా సరిగా లేవని కాలనీ ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారు.



**డ్రైనేజీ సౌకర్యం లేకుండానే రోడ్డు ఏర్పాటు**

ఈ కాలనీలో ముందుగా డ్రైనేజీ సౌకర్యం ఏర్పాటు చేయకుండానే రోడ్లు వేశారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు ప్రజా ప్రతినిధులకు అధికారులకు మొరపెట్టుకున్న డ్రైనేజీ సౌకర్యం కల్పించడం లేదని అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కాలనీలో మిగిలిన చోట్ల డ్రైనేజీ పనులు చేపట్టిన తర్వాతనే రోడ్డు సౌకర్యం కల్పించాలని కాలనీ ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

**చిన్న వర్షానికే బురదమయమైన రోడ్లు**

కాలనీలో చిన్న వర్షానికి రోడ్లన్నీ బురద మయము అయినాయి. ఈ రోడ్డు గుండా కాలనీ ప్రజలు, వృద్ధులు వికలాంగులు, వాహనదారులు ప్రయాణించాలంటే ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులకు వినతి పత్రం అందజేసిన కూడ పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులు తెలుసుకొని తమకు న్యాయం చేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

వర్షపు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారాల దిశగా అధికారులు పనిచేయాలని ప్రజలు కోరుతున్నారు. నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి అత్యవసర చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు



**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** సంగారెడ్డి పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆషాఢ మాస బోనాల పండుగను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక పద్మశాలి సంఘ భవనం నుంచి అస్తబల్‌లో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వరకు మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఎస్పీ క్యాంపు కార్యాలయం సమీపంలోని శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండు సత్యనారాయణ మాట్లాడుతూ బోనాల వేడుకలను విజయవంతం చేసిన పద్మశాలి కుల బాంధవులు, మహిళా భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఎలాంటి వ్యాధులు రాకుండా, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు పుష్కలంగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో జీవించాలని శ్రీ నల్ల పోచమ్మ తల్లి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆషాఢ మాస వనభోజనాల నిర్వహణకు అనుమతి కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు తౌటి భగవాన్దాస్, పట్టణ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ మార్కండేయ, చిట్యాల విశ్వనాథం, గుజ్జారి రుక్కయ్య, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు గంధమల్లె రాజు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కొలిపాక విక్రమాదిత్య, జిల్లా యువజన కార్యదర్శి సుప్పాల శ్రీనివాస్, పట్టణ యువజన అధ్యక్షుడు శ్రీరామ్ వెంకట్, పట్టణ మహిళా అధ్యక్షురాలు పాలడుగు భారతి, కార్యదర్శి సుప్పాల సంగీతతో పాటు సంఘ ప్రతినిధులు, మహిళా భక్తులు, పద్మశాలి కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్దార్ నగర్‌లో బోనాల వేడుకలలో కెఎల్ఆర్

### ఘన స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు అభిమానులు

### మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సమతా ప్రకాష్



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ డివిజన్ సర్దార్ నగర్ ఏరియాలో. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు సమత ప్రకాష్ ఆధ్వర్యంలో. బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గము ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి విచ్చేయడం జరిగింది కెఎల్ఆర్ మాట్లాడుతూ.. గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు సమతా ప్రకాష్ తో పాటు. తుక్కుగూడ డివిజన్ ప్రెసిడెంట్ బోధ పాండురంగారెడ్డి కందుల ప్రకాష్ ముదిరాజు యాదగిరి గౌడ్ ప్రశాంత్ గౌడ్ రాజు గౌడ్ సందీప్ గౌడ్ కందుల శ్రీనివాస్ రెడ్డి గల అజయ్ శివ ముదిరాజ్ శ్రీధర్ ముదిరాజ్ పూర్ణ కుమార్ సాయి మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.